మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 266 | గురువారం 28 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-



# కుండపోత వర్షం

## కామారెడ్డి, మెదక్ జిల్లాలు అతలాకుతలం

- కామారెడ్డిలో 43.1 సెం.మీ వర్షపాతం ..రైలు పట్టాలు దెబ్బతినడంతో రాకపోకలకు ఆటంకం
- మెదక్‌లో వాగుల్లో చిక్కుకున్న పది మంది.. ఆర్మీ బృందాల తక్షణ స్పందన
- పోచారం జలాశయం ప్రమాదపు అంచుకు .. ప్రధాన రహదారులు జలదిగ్బంధంలో
- గోడకూలి వైద్యుడు మృతి..రోడ్డు దెబ్బతినడంతో రవాణా మోకాళ్లపై
- సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష, అధికారుల అప్రమత్తత .. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బలగాల చొరవ

**తెలంగాణలో అల్పపీడన ప్రభావంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రివరకు కుండపోత వర్షాలు కురిశాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు దంచికొట్టడంతో జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది.**

న్యూస్ డెస్క్ ,27ఆగష్టు(క్రాంతిన్యూస్ ): కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆర్గొండలో 43.1 సెం.మీ వర్షపాతం నమోదవగా, మెదక్ జిల్లా సర్దానలో 30.2 సెం.మీ, నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 32.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. వర్షాల తీవ్రత దృష్ట్యా అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు.వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పంట పొలాలు చెరువుల్లా మారిపోయాయి, కొన్ని ప్రాంతాల్లో రోడ్లు తెగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కామారెడ్డి – భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద గండిపడటంతో రైళ్లు నిలిచిపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు రాత్రి నిద్రలేని రాత్రిని గడిపారు. పోచారం జలాశయం ప్రమాద ఘట్టానికి చేరింది. 1.3 లక్షల క్యూసెక్కుల వరదనీరు ప్రవహించడంతో మెదక్ – ఎల్లారెడ్డి రహదారిపై నీరు చేరి రాకపోకలు స్తంభించాయి.

2 లో

# విశ్వశాంతి మహాశక్తి

## గణపతి దర్శనంతో ఖైరతాబాద్ గణేశ్

- 71 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు ప్రారంభం
- ఈ సంవత్సరం 69 అడుగుల ఎత్తులో విశ్వశాంతి మహాశక్తి గణపతి
- 125 మంది శిల్పుల కలయికతో 84 రోజుల్లో నిర్మాణం
- సెప్టెంబర్ 6న నిమజ్జనంతో ఉత్సవాలు ముగింపు
- లక్షలాది భక్తులు తరలివచ్చే అంచనా – నగరంలో భక్తి సందడి

హైదరాబాద్ నగరంలో ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వేడుకల్లో ఒకటి. 1954లో స్వాతంత్ర్య సమరయోధుడు సింగారి శంకరయ్య ప్రారంభించిన ఈ ఉత్సవాలు ఈ సంవత్సరం 71వ సంవత్సరంలోకి ప్రవేశించాయి.ఈ ఏడాది ఖైరతాబాద్ గణపతిని "విశ్వశాంతి మహాశక్తి గణపతి" అనే థీమ్‌తో 69 అడుగుల భారీ విగ్రహంగా రూపొందించారు. ఈ విగ్రహాన్ని శిల్పి చినస్వామి రాజేంద్ర రూపొందించగా, ఆయన 1978 నుండి ప్రతి సంవత్సరం ఖైరతాబాద్ గణపతిని తయారు చేస్తూ వస్తున్నారు.



2 లో

# సీఎం రేవంత్ లుక్‌లో

## గణపతి విగ్రహం!

- గోషామహల్ నియోజకవర్గంలోని అఘాపూర్ మండపంలో 12 అడుగుల విగ్రహం
- ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ నేతృత్వంలో రూపకల్పన

హైదరాబాద్ ,27 ఆగష్టు ( క్రాంతిన్యూస్ )

హైదరాబాద్ నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్న తరుణంలో, అఘాపూర్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. గోషామహల్ నియోజకవర్గంలోని అఘాపూర్ ప్రాంతంలో ఈసారి వినాయకుడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెటప్‌లో రూపుదిద్దడం విశేషంగా నిలిచింది. ఈ వినూత్న ఆలోచనతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినది స్థానిక ఫిషరీస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయి కుమార్.

2 లో



## ఏజెంట్ల వలలో చిక్కి మోసపోవద్దు

### : కేంద్ర మంత్రి పెమ్మసాని




2 లో

వివిధ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఏజెంట్లు యువతను మోసం చేస్తున్నారని, ఆ ఏజెంట్లలో తెలుగువారు కూడా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఉద్యోగాల పేరిట మయన్మార్‌లో చిక్కుకున్న 41 మంది భారతీయులను విదేశాంగ శాఖ బుధవారం భారత్‌కు తీసుకొచ్చింది.

# హైదరాబాద్‌లో మళ్లీ అగ్ని అలజడి!

- పెట్రోల్ నింపుతున్న సమయంలో బైక్‌కు మంటలు.. క్షణాల్లో కలకలం
- సిబ్బంది అప్రమత్తతతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చిన పరిస్థితి
- రెండు బైకులు దగ్ధం.. వీడియోలు వైరల్



హైదరాబాద్ నగరంలో శనివారం మరోసారి అగ్నిప్రమాదం భయాందోళన రేపింది. బోయినపల్లి ప్రాంతంలోని ఓ ప్రముఖ పెట్రోల్ బంక్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన, క్షణాల్లో స్థానికులను, వాహనదారులను హడలెత్తించింది. పెట్రోల్ నింపిస్తున్న సమయంలో రెండు బైకులకు మంటలు అంటుకోవడం కలకలానికి దారితీసింది.

2 లో

## తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి

### : సీఎం చంద్రబాబు



2 లో

# ట్రంప్ టారిఫ్‌లు

## రష్యా చమురు కొంటున్నందుకు కాదు

- ఇది మేల్కొలుపుగా మారాలి : అమితాబ్ కాంత్
- "చైనా, రష్యాతో చర్చలు... భారత్‌పై ఒత్తిడి ఎందుకు?"
- ట్రంప్ టారిఫ్‌లతో 48 బిలియన్ డాలర్ల ఎగుమతులకు ముప్పు




2 లో

మిత్రదేశం అని చెబుతూనే భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించారు. దాంతో భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాల భారం అమలవుతోంది. ఈ నేపథ్యంలో నీతిఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు.

"ట్రంప్ టారిఫ్‌లను మనదేశం ఒక మేల్కొలుపుగా చూడాలి. ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏంటంటే.. రష్యా, చైనాతో అమెరికా చురుకుగా చర్చలు జరుపుతోంది. రష్యా చమురు కు అతిపెద్ద కొనుగోలుదారు చైనా. కానీ, టారిఫ్‌లతో భారత్ మీద విరుచుకుపడుతున్నారు.

## నేటిమాట


"భయంతో మనిషి బతికినంతకాలం, స్వేచ్ఛ అతడికి దూరమే."



సర్దార్ వల్లభభాయ్ పటేల్

'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్న

## సైనికుడి మృతి



2 లో

విల్లివాక్కం, 'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్న సైనికుడు మృతి చెందారు. విరుదునగర్ జిల్లా ముత్తుసామిపురానికి చెందిన చరణ్ 8 ఏళ్లు సైన్యంలో పనిచేశారు.



## ఆలయ స్థలంపై

# వివాదం

### తాలూకా కార్యాలయానికి చేరిన వినాయక విగ్రహం

వేలూరు,27ఆగస్టు ( క్రాంతిన్యూస్ ):వేలూరు జిల్లా గుడియాత్తం తాలూకాలో ఆలయ స్థలంపై రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం చివరికి పోలీసుల జోక్యానికి దారి తీసింది. తట్టపారై గ్రామంలో నిర్మాణంలో ఉన్న సిద్ధి వినాయక ఆలయ స్థలాన్ని తమదంటూ రెండు వర్గాలు పొంతన లేకుండా వ్యవహరించడంతో పోలీసు శాఖ వినాయకుడి విగ్రహాన్ని తాత్కాలికంగా తాలూకా కార్యాలయంలో భద్రపరిచింది.వివరాల్లోకి వెళ్తే, ఆదివారం కొంతమంది వ్యక్తులు అకస్మాత్తుగా గణపతి విగ్రహాన్ని ఆలయ స్థలానికి తీసుకొచ్చి పూజలు నిర్వహించారు.

2 లో

# బస్సులో బిక్షాటన

### చేసిన ఆటో డ్రైవర్లు..

- రోడ్డున పడ్డామంటూ ఆవేదన



2 లో

KR TV క్రాంతి
గురువారం 28 ఆగస్టు 2025

# కుండపోత వర్షం

## కామారెడ్డి, మెదక్ జిల్లాలు అతలాకుతలం

మొదటి పేజీ తరువాయి

మంజీరా నదిలోకి భారీగా వరద పోటెత్తడంతో తీర ప్రాంతాల ప్రజలకు అధికారులు అప్రమత్తత సూచించారు.

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో తండ్రీకొడుకులు కారుతో సహా వాగులో చిక్కుకున్నారు. తొలుత చెట్టుపైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు. 9 గంటల నరకయాతన అనంతరం వరద తగ్గడంతో బయటపడ్డారు. ఇదే మండలంలో గోడకూలి వైద్యుడు వినయ్ (28) మృతి చెందడం గ్రామంలో విషాదం నింపింది.

మెదక్ జిల్లాలో వాగులో చిక్కుకున్న 10 మందిని ఆర్మీ బృందాలు రక్షించాయి. హవేలిఘనపూర్ మండలం రాజపేటతండాలో లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ నేతృత్వంలో 30 మంది జవానులు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.


అలాగే నిర్మల్, ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లో వర్షాలు ఉధృతంగా కొనసాగుతుండడంతో అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరిగే పరీక్షలు వాయిదా పడ్డాయి.

పట్టాల కింద గండి: కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలో కల్యాణి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్రిడ్జి పనులపై ఉన్న కార్మికులు వరదలో చిక్కుకున్నారు. రైల్వే పట్టాల కింద గండి ఏర్పడడంతో రైళ్ల రాకపోకలకు విఘాతం ఏర్పడింది.

### సీఎం సమీక్ష, అప్రమత్తత:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిస్థితిని గంభీరంగా తీసుకుని అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పురాతన ఇళ్లు, మండపాలు, విద్యుత్ స్తంభాలు, వంతెనలు, చెరువులు, కుంటలు– అన్నింటిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, పోలీసు, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు.

వినాయక చవితి నేపథ్యంలో ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. మండపాల వద్ద భద్రతకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో రాకపోకలు నిలిపివేయాలని స్పష్టం చేశారు.



పోచారం జలాశయంపై నుంచి ప్రవహిస్తున్న వరద

### విపత్తు సమీక్ష టెలికాన్ఫరెన్స్:

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సచివాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నిర్మల్, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బలగాలను అదనంగా పంపించారు.

## తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి : సీఎం చంద్రబాబు

విజయవాడ: సితార సెంటర్‌లో ఏర్పాటు చేసిన 72 అడుగుల కార్యసిద్ధి మహాశక్తి గణపతిని సీఎం చంద్రబాబు దర్శించుకున్నారు. డూండీ గణేష్ సేవాసమితి ఆధ్వర్యంలో మహాగణపతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గణేషుడిని ప్రార్థించినట్టు తెలిపారు. “ తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా సంతోషంగా ఉండాలి. అభివృద్ధి పనులకు ఆటంకం కలగకూడదని కోరుకున్నా. బుడమేరు వరద మరోసారి రాకుండా చర్యలు తీసుకున్నాం. గోదావరి నుంచి 1500 టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాలు నిండుకుండలా ఉన్నాయి” అని సీఎం తెలిపారు.

## ట్రంప్ టారిఫ్‌లు రష్యా చమురు కొంటున్నందుకు కాదు

మొదటి పేజీ తరువాయి..

ఈ సుంకాలు రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు కాదని మనకు స్పష్టంగా అర్థమవుతోంది. దేశ ఇంధన భద్రత, వ్యూహాత్మక స్వయంపత్రిపత్తి విషయంలో ఎప్పటికీ రాజీపడకూడదు. గతంలో ఎన్నో సందర్భాల్లో భారత్ ప్రపంచ ఒత్తిడికి లొంగిపోకుండా నిల్చుంది. ఇప్పుడు అలాగే వ్యవహరించాలి. ఇలాంటి పరిస్థితులను సంస్కరణలకు అవకాశంగా మార్చుకోవాలి” అని అమితాబ్ కాంత్ సూచించారు.

### ట్రంప్ సుంకాలతో.. లక్షలాది ఉద్యోగాలకు ముప్పు! - సీటీఐ

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా విధించిన సుంకాల పై ఇటీవల విదేశాంగమంత్రి జైశంకర్ స్పందించిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి అత్యధిక చమురు కొనుగోలు చేస్తున్న దేశం భారత్ కాదని.. చైనా అని పేర్కొన్నారు. అంతేకాదు.. మాస్కో నుంచి అత్యధిక స్థాయిలో ఎల్పీజీ దిగుమతి చేసుకుంటున్న దేశం కూడా భారత్ కాదని, ఐరోపా యూనియన్ అని వెల్లడించారు. ప్రపంచ ఇంధన ధరల స్థిరీకరణకు భారత్ సాయాన్ని అమెరికా కోరిందని, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాలని కూడా అగ్రరాజ్యమే సూచించిందని అన్నారు. 2022 తర్వాత రష్యాతో వాణిజ్యం అత్యధికంగా జరిపిన దేశం కూడా భారత్ కాదని అన్నారు. అయినా తమపైనే ఎక్కువ సుంకాలు విధించడంలోని తర్కమేంటో అర్థం కావడం లేదని జైశంకర్ పేర్కొన్నారు.

ఇక అమెరికా విధించిన సుంకాలు ప్రస్తుతం అమల్లోకి వచ్చాయి. మన దేశం నుంచి ఎగుమతయ్యే 48 బిలియన్ డాలర్ల వాణిజ్యంపై ఈ ప్రభావం ఉంటుంది. మన ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేందుకే అమెరికా ఇటువంటి చర్యలకు దిగుతోందని, ఇందుకు భారత్ భయపడవద్దని ది ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఛైర్మన్ గోయల్ అభిప్రాయపడ్డారు. అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఆలయ స్థలంపై వివాదం

**- తాలూకా కార్యాలయానికి చేరిన వినాయక విగ్రహం**

మొదటి పేజీ తరువాయి

దీనిపై ప్రత్యర్థి వర్గం గుడియాత్తం సబ్–కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా చూడటానికి సబ్–కలెక్టర్ సుబ్బులక్ష్మి, తాలూకా పోలీసులు మంగళవారం ఉదయం తట్టపారై గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ఈ నేపథ్యంలో పోలీసులు ఆలయంలో ఉన్న గణేశ విగ్రహాన్ని తరలించేందుకు ప్రయత్నించగా, గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వాగ్వివాదానికి దారి తీయగా, సబ్–కలెక్టర్ ప్రజలను శాంతింపజేస్తూ “స్థలానికి సంబంధించిన సరైన పత్రాలను సమర్పించిన తరువాతే తదుపరి చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు.గ్రామస్తుల అంగీకారంతో, పోలీసులు ఆ విగ్రహాన్ని తీసుకెళ్లి తాలూకా కార్యాలయంలో భద్రతలో ఉంచారు. సంబంధిత కాగితాల పరిశీలన అనంతరం విగ్రహం విషయంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## బస్సులో బిక్షాటన చేసిన ఆటో డ్రైవర్లు..



ఏలూరు జిల్లా పోలవరం మండలంలో ఆటో డ్రైవర్ల ఆవేదన స్థానికుల హృదయాలను కదిలించేలా మారింది. జీవనోపాధి కోసం రాత్రింబవళ్లు కష్టపడే ఆటో యూనియన్ సభ్యులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మంగళవారం మహా ధర్నాకు దిగారు. ఏటుగట్టు వద్ద సమూహంగా చేరి, రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఇది చూసిన స్థానికులు క్షణం ఆగి, వారి పరిస్థితిని అర్థం చేసుకునే ప్రయత్నం చేశారు. మా ఇళ్లలో పిల్లలకు అన్నం పెట్టలేకపోతున్నాం.. కనీస జీవనోపాధి లేక రోడ్డున పడ్డామని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

### స్త్రీశక్తి పథకమే కారణం అంటున్న డ్రైవర్లు

ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం వల్ల ఆటో డ్రైవర్లు పూర్తిగా ఉపాధి కోల్పోయినట్లు వారు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఈ పథకం కింద వాహనాలు నడుస్తుండటంతో, తమ ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని చెబుతున్నారు. మేము రోజూ సంపాదించే డబ్బుతోనే కుటుంబాలను పోషిస్తున్నాం. కానీ ఇప్పుడు మా ఆదాయం పూర్తిగా ఆగిపోయింది. దాంతో పిల్లల చదువులు, ఇళ్ల ఖర్చులు, వాహనాల రుణాలు అన్నీ కుప్పకూలిపోయాయని బాధతో తెలిపారు.

### రోడ్డుపై బిక్షాటన.. ర్యాలీతో నిరసన

ఏటుగట్టు వద్ద ధర్నా అనంతరం ఆటో డ్రైవర్లు పోలవరం మెయిన్ సెంటర్‌లో ఆర్టీసీ బస్సుల్లో బిక్షాటన చేపట్టారు. ప్రయాణికుల ముందు చేతులు చాపి తమ బాధను తెలియజేశారు. ఇంత దారుణమైన పరిస్థితి వస్తుందని ఊహించలేదు. జీవనోపాధి కోసం బిక్షాటన చేయాల్సి రావడం మా దురదృష్టం అంటూ కన్నీటితో చెప్పారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, మా సమస్యలకు పరిష్కారం కావాలి, మాకు ఉపాధి ఇవ్వాలి అంటూ నినాదాలు చేశారు.

### ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి

తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన యూనియన్ నాయకులు, సమస్యపై ప్రభుత్వం తక్షణం స్పందించాలని కోరారు. మా ఇళ్లలో ఆహారం పెట్టలేని పరిస్థితి తలెత్తింది. రుణాలు తీర్చలేక వాహనాలు స్వాధీనం అవుతున్నాయి. మేము రోడ్డున పడ్డాం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

కుటుంబాలపై మానసిక ఒత్తిడి

ఆటో డ్రైవర్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కొందరి పిల్లలు పాఠశాలలు మానేయాల్సిన పరిస్థితి, మరికొందరు ఇంటి అద్దెలు కూడా చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. “మా భర్తలు ఇంట్లోకి రావడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. రోజూ రాత్రి ఏం తినాలో అని ఆలోచిస్తూ కన్నీళ్లు కారుస్తున్నాం” అంటూ మహిళలు మీడియా ముందు వేదన వ్యక్తం చేశారు.

## ‘ఆపరేషన్ సిందూర్’లో పాల్గొన్న సైనికుడి మృతి

మొదటి పేజీ తరువాయి..

ఈయనకు భార్య పవిత్ర, 11 నెలల కుమార్తె ఉన్నారు. ఆయన ‘ఆపరేషన్ సిందూర్’లో పాల్పంచుకున్నారు. కశ్మీర్ పుంజై జిల్లాలోని మిలిటరీ శిబిరంలో ఈనెల 22న హఠాత్తుగా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయారు. చరణ్ మృతదేహాన్ని సోమవారం ముత్తుసామిపురానికి తీసుకొచ్చి సైనిక మర్యాదలతో అంత్యక్రియలు నిర్వహించారు.

## సీఎం రేవంత్ లుక్‌లో గణపతి విగ్రహం!

మొదటి పేజీ తరువాయి..

విగ్రహం దాదాపు 12 అడుగుల ఎత్తు కలిగి ఉండగా, గణపయ్యకు నలుపు ప్యాంట్, తెలుపు షర్ట్, మెడలో కండువా, చేతిలో ఒక పత్రంతో సీఎం గెటప్‌ను ప్రతిబింబించేలా రూపొందించారు. ఆయన వెనుకభాగంలో తెలంగాణ రాష్ట్ర పటాన్ని ప్రతీకాత్మకంగా చేర్చి రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని ప్రతిఫలించే ప్రయత్నం చేశారు.“ప్రజల గణపయ్య ప్రజల మాదిరిగానే ఉండాలనే ఉద్దేశంతో ఈ రూపకల్పన చేసాం. ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేదు, ఇది పూర్తిగా భక్తి భావంతో చేసిన వినూత్న ఆలోచన” అని మెట్టు సాయి కుమార్ మీడియాకు వెల్లడించారు.మండపం చుట్టూ రోజంతా భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు భక్తుల కోసం సమగ్రంగా అమలు చేస్తున్నారు. భజన బృందాలు, డప్పు నృత్యాలు, హరిదాసుల కీర్తనలు మండపానికి భక్తి శోభను తీసుకువస్తున్నాయి. చిన్నారులు, యువత, వృద్ధులు కలిసి గణపయ్యకు నృత్యగీతాల రూపంలో సేవలందిస్తున్నారు.ఈ విగ్రహం ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. #CMGanapayya, #RevanthGanesh వంటి హాష్‌ట్యాగ్‌లు ట్రెండింగ్‌లో కొనసాగుతుండగా, నెటిజన్లు “సూపర్ క్రియేటివిటీ”, “హైదరాబాద్ గణపయ్యలు ఎప్పుడూ స్పెషల్” అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## హైదరాబాద్‌లో మళ్లీ అగ్ని అలజడి!

మొదటి పేజీ తరువాయి..

సాక్షుల తెలిపిన వివరాల ప్రకారం, ఒక బైక్‌కు పెట్రోల్ నింపుతున్న సమయంలో ఆ బైక్ నుండి స్పార్క్ రావడంతో మంటలు వచ్చాయి. వెంటనే పక్కనే ఉన్న మరో బైక్‌కి మంటలు అంటుకున్నాయి. పరిస్థితి తారాస్థాయికి చేరేలోపు, బంక్ సిబ్బంది అప్రమత్తతతో ఫైర్ ఎక్స్టింగ్విషర్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

అప్పటికి ఫైర్ సిబ్బంది చేరేలోపు మంటలు పూర్తిగా ఆర్పివేయడం పెద్ద ప్రమాదం తప్పించిందని అధికారులు వెల్లడించారు. బంక్ వద్ద ఉన్న డ్రైవర్లు, కస్టమర్లు భయంతో సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు.

ఈ ప్రమాదంలో రెండు బైకులు పూర్తిగా దగ్ధం కాగా, అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణహాని జరగలేదు. సిబ్బంది వెంటనే ఇతర వాహనాలను దూరంగా తరలించి మరో ప్రమాదాన్ని అడ్డుకున్నారు.

ప్రమాద సమయంలో సీసీ కెమెరాలు పనిచేస్తుండటంతో, పోలీసు అధికారులు ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. ప్రాథమికంగా స్పార్క్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియజేయాలని యాజమాన్యాన్ని అడిగినట్టు తెలుస్తోంది.

ప్రమాద సమయంలో అక్కడే ఉన్న స్థానికులు ఈ దృశ్యాలను వీడియో తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఘటన వైరల్ అయ్యింది. దీంతో నగరవ్యాప్తంగా భద్రతపై చర్చ మొదలైంది.

బంక్ మేనేజర్ మీడియాతో మాట్లాడుతూ, “సిబ్బందికి ముందుగానే ఫైర్ సేఫ్టీపై శిక్షణ ఇవ్వడం వల్లే ప్రమాదం పెద్దగా కాకుండా నిలిచింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తలు తీసుకుంటాం” అని తెలిపారు.

ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్ నగరంలోని ఇతర పెట్రోల్ బంక్ యాజమాన్యాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఫైర్ సేఫ్టీ పరికరాలు పనిచేస్తున్నాయా లేదా అన్నదాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే, కస్టమర్లు కూడా మొబైల్ ఫోన్లు, సిగరెట్ వాడకాలు వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## విశ్వశాంతి మహాశక్తి గణపతి దర్శనంతో ఖైరతాబాద్ గణేశ్

మొదటి పేజీ తరువాయి..

**నిర్మాణ విశేషాలు:**

ఈ విగ్రహాన్ని 125 మంది కళాకారులు కలిసి 84 రోజుల్లో నిర్మించారు. పూర్తిగా పర్యావరణ అనుకూలంగా రూపొందించిన ఈ విగ్రహంలో:

1,000 బ్యాగుల మట్టి
30 టన్నుల ఉక్కు
70 బ్యాగుల తినుబండార తీపలు (రైస్ హస్క్)
50 బళ్ల ఉల్లికెట్టిన వేపపొదల (డ్రై గ్రాస్) వాడారు.

ఈ నిర్మాణ శైలితో ఖైరతాబాద్ గణేశ్ ఆధ్యాత్మికతతో పాటు సాంకేతిక ప్రావీణ్యంనూ ప్రతిబింబిస్తోంది.

**ఉత్సవాలు, నిమజ్జన తేదీ:**

వినాయక చవితి ప్రారంభమైన రోజు (ఆగస్టు 28) నుంచే భక్తుల రద్దీ ప్రారంభమైంది. ఖైరతాబాద్ గణపతికి భక్తులు వందల సంఖ్యలో పూజలు, అభిషేకాలు చేస్తున్నారు.

నిమజ్జనోత్సవం సెప్టెంబర్ 6, 2025న ఘనంగా జరగనుంది.

**చిత్ర పరిశ్రమలో గుర్తింపు:**

ఖైరతాబాద్ గణపతికి సినీ ప్రపంచంలోనూ ప్రత్యేక స్థానం ఉంది. ప్రముఖ దర్శకుడు కే. విశ్వనాథ్ రూపొందించిన లిలి1983 చిత్రం ‘సాగర సంగమం’లిలిలో కమల్ హాసన్ నాట్య ప్రదర్శనలు ఖైరతాబాద్ గణపతి ముందు చిత్రీకరించబడ్డాయి.

## ఏజెంట్ల వలలో చిక్కి మోసపోవద్దు

**: కేంద్ర మంత్రి పెమ్మసాని**

మొదటి పేజీ తరువాయి..

**దిల్లీకి చేరుకున్న భాధితుల్లో నలుగురు ఏపీకి చెందిన వారున్నారు.** ఏపీ భవన్‌లో ఆశ్రయం పొందుతున్న వీరు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిశారు. అనంతరం ఏపీ భవన్ అధికారులు బాధితులను వారి స్వస్థలాలకు పంపించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు ఇప్పిస్తామని థాయ్‌లాండ్ తీసుకెళ్లి.. అక్కడి నుంచి అటవీమార్గంలో మయన్మార్‌కు తరలించారని చెప్పారు. “అమెరికా, యూరప్‌లాంటి దేశాల నుంచి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేలా యువతపై ఒత్తిడి చేశారు. అలా చేయని వారిని చిత్రహింసలకు గురిచేశారు. కొందరు ఆ బాధలు తట్టుకోలేక అక్కడే ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. స్పష్టత లేకుండా యువత ఉద్యోగాలంటూ విదేశాలకు వెళ్లకూడదు. ఆన్‌లైన్ స్కామ్స్‌లో చిక్కొద్దు. పిల్లల్ని పంపించేటప్పుడు తల్లిదండ్రులు ఒకటిపదిసార్లు ఆరా తీయాలి”అని చెప్పారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య



హనుమకొండ, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్): హనుమకొండ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేయి స్తంభాల దేవాలయంలో రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు పూజలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తొలుత ఆలయంలో ఉన్న ఉత్తిష్ట గణపతి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.తొమ్మిది రోజులు పాటు జరిగేఉత్సవాలకు ఎంపీ,ఎమ్మెల్యే జ్యోతి వెలిగించి ప్రారంభించారు.అనంతరం గణనాథుడిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో అందరూ పూజా ఫలితం పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమలో పార్టీ నాయకులు,ఆలయ అర్చకులు,అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు



హనుమకొండ, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): హనుమకొండ సుబేదారిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ పాలకవర్గం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవన్ లో గణపతి నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్దలతో ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో చైర్మన్,పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి,రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు,జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, చెన్నమనేని జయశ్రీ,బాశెట్టి హరిప్రసాద్,రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ జె. కిషన్ రావు,టి. మధుసూదన్ రావు, టెక్నికల్ సూపర్ వైజర్ ఎ. సురేష్,జి.శివకుమార్,బి. కరుణ శ్రీ,జగదీశ్వర్,ఆనంద్ కుమార్, స్వప్న,ఎ.కల్పన,కేసోజు రమేష్, నర్సింహా చారి,శ్రీకాంత్,భరత్, మనోజ్,లత,రాజు,పోశాలు, సమ్మక్క,యం.పోశాలు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎ.ఏం.సి రిటైల్ కూరగాయల వ్యాపారస్తుల వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల నిర్వహణ



ఖమ్మం, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): ఖమ్మం లోని ఏ.ఏం.సి రిటైల్ కూరగాయల మార్కెట్ లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను, జోరు వాన కురుస్తున్న నేపథ్యంలో, ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రధానాచార్యులు మొదటగా, గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, రక్షాబంధనం, మండపారాధన, కలశ స్థాపన, విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు చేసారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేసారు. అనంతరం ఏ.ఏం.సి రిటైల్ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ కే.కే సాయి మాట్లాడుతూ, ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలు, పురస్కరించుకొని, ప్రతిరోజు సరస్వతి పూజ, కుంకుమ పూజ, హెూమం లాంటి కార్యక్రమాలు, చేపడతామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, సెక్రెటరీ నాళం గోపి, జాయింట్ సెక్రెటరీ చెరుకూరి నాగమణి, కోశాధికారి పసుపులేటి రాముడు, మాజీ ప్రెసిడెంట్ నాలం నాగేశ్వరరావు, మాజీ ప్రెసిడెంట్ మునగాల వెంకన్న, మాజీ ప్రధాని జంగలి లింగయ్య, బోయినపల్లి కొండలు, ఎం.వి.ఎం వెంకటేశ్వర్లు, తోట నాగేశ్వరరావు, కిలారి రాంరెడ్డి, సి.హెచ్ నరేష్, బండారు శేఖర్, పొదిల సురేష్,పి.సాయి,పి.బిచ్చం, గడదాసు సతీష్, ఆకుకూరల యూనియన్ మరియు కమిషన్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం 6వ వార్డులో ఘనంగా గణనాథుని వేడుకలు



ఖమ్మం/ఏదులాపురం, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): వినాయక చవితి పురస్కరించుకొని శ్రీ అభయ టౌన్ షిప్ లో జోరువాన కురుస్తున్నా, కాలనీ వాసులందరూ, భక్తి శ్రద్దలతో గణపతిని పూజించారు. అవధానులు సాయినాథ శర్మ ఈ కార్యక్రమం ను ప్రారంభించారు. మొదటగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, రక్షాబంధనం, మండపారాధన, కలశ స్థాపన, విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు చేసారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. కాలనీ లో గత 4 సంవత్సరాలనుండి మండపం ఏర్పాటు చేసి కాలనీ వాసులందరూ, తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహిస్తారు. శ్రీ అభయ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొదటి రోజు చాలా ఘనంగా పూజలు నిర్వహించారు. నవరాత్రులు పిల్లలు, పెద్దలు, మహిళలు, ప్రతి ఒక్కరూ, ఈ కార్యక్రమాల్లో పాల్గొని దిగ్విజయం చేయాలని, మనస్ఫూర్తిగా కోరుచున్నట్లు,శ్రీ అభయ గణేష్ ఉత్సవ కమిటీ వారు తెలియజేసారు . అంతేకాకుండా ఈ సంవత్సరం దాతల సహకారంతో కాలనీకి శాశ్వతంగా ఉండేలా సౌండ్ సిస్టం, మరియు 100 కుర్చీలను కూడా ఏర్పాటు చేసుకోబోతున్నట్లు, వారు తెలియజేసారు. శ్రీ అభయ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో దాతలను ఘనంగా సన్మానించనున్నట్లు,ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయ టౌన్షిప్ వాస్తవ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యమైన ఘట్టాలు ఈ క్రింది తేదీలలో నిర్వహించబడును, ఆ తేదీల వివరాలు, 29-08-2025 శుక్రవారం కుంకుమ పూజ సాయంత్రం 7:30 గంటలకు, 30-08-2025 శనివారం సరస్వతి పూజ సాయంత్రం 7:30గంటలకు, 31-08-2025 ఆదివారం అన్నదానం మధ్యాహ్నం 12:00 గంటలకు, 02-09-2025 మంగళవారం గరిక పూజ ఉదయం 7:00 గంటలకు, 04-09-2025 గురువారం లక్ష్మీ గణపతి హోయము ఉదయం 6:00గంటలకు, 05-09-2025 శుక్రవారం గణపతి స్వామి వారి కళ్యాణం రాత్రి 9:00గంటలకు, 06-09-2025 శనివారం స్వామివారి శోభాయాత్ర నిమజ్జనం, కార్యక్రమాలు ఉంటాయని, శ్రీ అభయ గణేష్ ఉత్సవ కమిటీ వారు తెలియజేసారు.

## కొరివి మండల కేంద్రంలో సైబర్ వలకు చిక్కి 9,60,000 కోల్పోయిన ఆలయ ఉద్యోగి

### సైబర్ నేరగాళ్ల పట్ల అప్రవత్తంగా ఉండాలి-స్థానిక ఎస్సై సతీష్

కొరివి, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): మహబూబాబాద్ జిల్లాలోని కురవి శ్రీ వీరభద్రస్వామి దేవాలయం లో సినియర్ అసిస్టెంట్ గా విదులు నిర్వహిస్తున్న ఆలయా ఉద్యోగి జగన్నాధం సైబర్ వలలో పడి 9లక్షల 60 వేల రూపాయలు మోసపోయారు. పోయినట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ అతని 4 క్రెడిట్ కార్డు ల ద్వారా డబ్బులు కాజేశారని గమనించిన బాదితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు అనంతరం ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఎస్పీ డిఎస్పీ,సిఐ సూచనల మేరకు పోలీసులు ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నప్పటికీ అక్కడక్కడ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.. తెలిపారు ఎవరైనా సైబర్ నేరస్తుల బారిన పడినట్లయితే వెంటనే గోల్డెన్ హౌర్ ని వినియోగించుకుని 1930 నెంబర్ కి డయల్ చేసినట్లయితే మీ సొమ్ము రికవరీ అయ్యే అవకాశం ఉందని ఆయనతెలిపారు. ప్రస్తుతానికి బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.




## శాలివాహన సొసైటీ తరఫున వినాయక చవితి శుభాకాంక్షలు



ఖమ్మం, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): ఖమ్మం నగరంలో స్థానిక బస్ డిపో రోడ్డు పెవిలియన్ గ్రౌండ్ దగ్గర, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, అందరికీ అన్ని విఘ్నాలు తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, వినాయకుడిని పూజించడంలో భాగంగా వినాయక చవితి రోజైన ఈ రోజున వినాయకుడి విగ్రహాలు పూజా సామాగ్రి కోసం అక్కడికి చేరుకున్న ప్రజానీకానికి, మట్టి గణపతులను విక్రయిస్తున్న కుమ్మర శాలివాహన ప్రజాపతి సోదర, సోదరీమణులకు, వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసి, కులస్తులను, అభినందించిన శ్రీ దక్ష ప్రజాప్రతి శాలివాహన సొసైటీ శాలివాహన వెల్ఫే ట్రస్ట్ ఖమ్మం జిల్లా కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

## ఎ.ఏం.సి రిటైల్ కూరగాయల వ్యాపారస్తుల వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల నిర్వహణ.



ఖమ్మం, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): ఖమ్మం లోని ఏ.ఏం.సి రిటైల్ కూరగాయల మార్కెట్ లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను, జోరు వాన కురుస్తున్న నేపథ్యంలో, ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రధానాచార్యులు మొదటగా, గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, రక్షాబంధనం, మండపారాధన, కలశ స్థాపన, విగ్రహ ప్రతిష్ట, పూజా కార్యక్రమాలు చేసారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేసారు. అనంతరం ఏ.ఏం.సి రిటైల్ కూరగాయల మార్కెట్ ప్రెసిడెంట్ కే.కే సాయి మాట్లాడుతూ, ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలు, పురస్కరించుకొని, ప్రతిరోజు సరస్వతి పూజ, కుంకుమ పూజ, హెూమం లాంటి కార్యక్రమాలు, చేపడతామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, సెక్రెటరీ నాళం గోపి, జాయింట్ సెక్రెటరీ చెరుకూరి నాగమణి, కోశాధికారి పసుపులేటి రాముడు, మాజీ ప్రెసిడెంట్ నాలం నాగేశ్వరరావు, మాజీ ప్రెసిడెంట్ మునగాల వెంకన్న, మాజీ ప్రధాని జంగలి లింగయ్య, బోయినపల్లి కొండలు, ఎం.వి.ఎం వెంకటేశ్వర్లు, తోట నాగేశ్వరరావు, కిలారి రాంరెడ్డి, సి.హెచ్ నరేష్, బండారు శేఖర్, పొదిల సురేష్,పి.సాయి,పి.బిచ్చం, గడదాసు సతీష్, ఆకుకూరల యూనియన్ మరియు కమిషన్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 19 డివిజన్ లో పలు గణపతి మండపాలను సందర్శించిన కార్పొరేటర్ చామకూరి



ఖమ్మం, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ,19 వ డివిజన్ లో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం దగ్గరకు వెళ్లి కమిటీ సభ్యులతో కలిసి, వినాయకుని దర్శించుకొని డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్ట, ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, వీరస్వామి,దుర్గ, గణేష్, గోపాల్, శ్యామ్, లక్కీ, అజయ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో శాలివాహన సొసైటీ ఆధ్వర్యంలో గణపతి పూజలు



ఖమ్మం, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్): ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో దరిపెల్లి భాస్కర్ ఎస్.వి కంటి హాస్పిటల్ లో శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అండ్ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు, ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు మరియు కుమ్మరి శాలివాహన ప్రజాపతి బంధుమిత్రులందరికీ, సకల విఘ్నాలు తొలగిపోయి అందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, శాలివాహన వెల్ఫే ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు ధరిపెల్లి కిరణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగల రాధాకృష్ణ తో పాటు కార్యదర్శులు ముఖ్యులు మొగిలిచర్ల వెంకటేష్, నాంపల్లి పాపారావు, కొలిచలం చిరంజీవి, డాక్టర్ దరిపల్లి భాస్కర్, కాంపాటి రమేష్, శాతరాజు పల్లి చందు, కొత్తపల్లి సరవయ్య, డాక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొని విఘ్నేశ్వరుడి ఆశీస్సులు పొంది అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించడమైనది.

## కంచనపల్లి లో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



రఘునాథపల్లి, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): కంచనపల్లి గ్రామం లో బీసీ కాలనీ ఉన్నటువంటి శ్రీ పరమ శివాలయం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు.అనంతరం ప్రథమ పూజ శివాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి బిక్షపతి,అధ్యక్షులు గుత్తి మల్లేష్,ఉపాధ్యక్షులు కొడేగాని మహేష్,కార్యదర్శి గుండె అనిల్,మైలారపు కుమార్, జిగిరి సందీప్,కుకుడాలా కిరణ్ ముదిరాజ్,కొనికటి మహేష్, కదుదూల ఎల్లా రెడ్డి,నీల నవీన్,జిగిరి శ్రీను,గుత్తి మహేష్,పేంతల రాజు తో పాటు తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.







# పండగపూట తప్పిన ప్రమాదం.. పెట్రోల్ బంకులో చెలరేగిన మంటలు



తిరుమలగిరి , 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): బాలానగర్ వెళ్లే రహదారిలోని న్యూ బోయినపల్లిలో గల భారత్ పెట్రోల్ బంకులో సిబ్బంది ద్విచక్ర వాహనదారునికి పెట్రోల్ పోస్తుండగా ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా బంకులో ఉన్న వారందరు భయభ్రాంతులకు గురయ్యారు. ద్విచక్ర వాహనంలో పెట్రోల్ పోస్తుండగా మంటలు వ్యాపించడంతో అప్రమత్తమైన సిబ్బంది, స్థానిక ప్రజలు మంటలు ఆర్పడానికి తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ అగ్నిప్రమాద ఘటనలో రెండు ద్విచక్ర వాహనాలు కాలిపోగా బంకులోని రెండు పెట్రోల్ పంపులు మంటల్లో ధ్వంసం అయ్యాయి. సిబ్బంది, స్థానికుల అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. రోడ్డు పక్కగా ఉన్న పెట్రోల్ బంక్ లో అగ్నిప్రమాదం జరగడంతో బోయినపల్లి నుండి బాలనగర్ వెళ్లే రహదారిలో సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర అవస్తలకు గురయ్యారు.

# ఇల్లు కట్టుకుంటుంటే దౌర్జన్యం.. వృద్ధురాలి ఫిర్యాదు



బషీరాబాద్ , 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): తనకున్న అసైన్డ్ పట్టాలో ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నిస్తున్న వృద్ధురాలి పై సొంత మనుమడితో పాటుగా స్థానికంగా ఉన్న కొందరు, కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకారంతో దౌర్జన్యం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ వృద్ధురాలు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ నందానగర్ లో సత్యమ్మ (88) అనే వృద్ధురాలు తనకున్న అసైన్డ్ భూమిలో ఇల్లు కట్టుకునేందుకు పనులు చేపట్టింది.

విషయం తెలుసుకున్న తన మనవడు మరికొందరితో కలిసి కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది అయిన రఫత్ సహకారంతో పనులను అడ్డుకున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది సామాన్లను కార్యాలయానికి తీసుకువెళ్లాడని ప్రయత్నించగా విషయం ఏంటని అడగగా మీపై కంప్లైంట్ వచ్చింది అని చెప్తున్నాడు తప్ప అసలు కంప్లైంట్ ఏమున్నది..? ఎవరిచ్చారు..? అనే విషయాన్ని చెప్పకుండా దాచి పెట్టి ఇబ్బందులుకు గురి చేస్తున్నాడని వాపోతున్నారు. వీరి తీరు పై విసిగిపోయిన వృద్ధురాలు సత్యమ్మ జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించి తనను, తన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై ఫిర్యాదు చేసింది.

# మహేంద్ర యూనివర్సిటీ డ్రగ్స్ కేసులో నలుగురు అరెస్టు



బాచుపల్లి, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): బాచుపల్లిలోని మహేంద్ర యూనివర్సిటీ డ్రగ్స్ కేసులో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. యూనివర్సిటికి చెందిన ఇద్దరు స్టూడెంట్స్ తో పాటు మరో ఇద్దరు అరెస్టు అయ్యారు. డగ్స్ తీసుకుంటున్న 50 మంది విద్యార్థులను గుర్తించింది ఈగల్ టీమ్. కిలోకిపైగా గంజాయి, 47 గ్రాముల ఓజీ కుష్ డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. కొరియర్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుంటున్న విద్యార్థులు.. మణిపూర్‌కు చెందిన విద్యార్థి నోవెల్ల కీలక సూత్రధారిగా గుర్తింపు.. నోవెల్ల తో పాటు మరో విద్యార్థి అశర్ జావెద్ ఖాన్ లను అరెస్టు చేసిన ఈగల్..

బాచుపల్లిలోని మహేంద్ర యూనివర్సిటీ డ్రగ్స్ కేసులో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. యూనివర్సిటికి చెందిన ఇద్దరు స్టూడెంట్స్ తో పాటు మరో ఇద్దరు అరెస్టు అయ్యారు. డగ్స్ తీసుకుంటున్న 50 మంది విద్యార్థులను గుర్తించింది ఈగల్ టీమ్. కిలోకిపైగా గంజాయి, 47 గ్రాముల ఓజీ కుష్ డ్రగ్ స్వాధీనం చేసుకున్నారు. కొరియర్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుంటున్న విద్యార్థులు.. మణిపూర్‌కు చెందిన విద్యార్థి నోవెల్ల కీలక సూత్రధారిగా గుర్తింపు.. నోవెల్ల తో పాటు మరో విద్యార్థి అశర్ జావెద్ ఖాన్ లను అరెస్టు చేసిన ఈగల్

# మెదక్ లో జల ప్రళయం..జనజీవనం అస్తవ్యస్తం



మెదక్ , 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): మెతుకు సీమ జల దిగ్బంధం లో చిక్కుకుంది. చరిత్రలో ఎన్నడు లేని రికార్డు స్థాయిలో కురిసిన భారీ వర్షానికి జన జీవనం అస్తవ్యస్తంగా మారింది.. రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న గిరిజన తండా జలదిగ్బంధం లో చిక్కుకోగా.. డిగ్రీ కళాశాలలో 300 మంది విద్యార్థులను అధికారులు రక్షించారు.. చెరువు, వాగులు, కుంటలు వర్ష బీభత్సానికి కట్టలు తెంచుకొని విలయం సృష్టించి గ్రామాల రాకపోకలను నిలిచిపోయేలా చేసింది. మెదక్ జిల్లాలో చరిత్ర లో ఎన్నడు కురియని రికార్డు స్థాయిలో వర్షం కురింది. మెదక్, కామా రెడ్డి జిల్లాలో 20 సెంటీ మీటర్ల వర్ష పాతం నమోదైంది. దీనితో జిల్లా సరిహద్దులో ఉన్న ధూప్ సింగ్ తాండా జల దిగ్బంధం లో చిక్కింది. ఇళ్లలోకి నీళ్లు రావడం తో గిరిజనులు ప్రాణ భయం తో స్లాబ్ ల పైకి వెక్కి సహాయం కోసం గొంతెత్తి పరిస్థితి కలిగింది. బారీ వర్షాలకు నాగా పూర్ జాతీయ రహదారి పై రాకపోకలు నిలిపి వేశారు. నార్సింగ్ సమీపంలో రోడ్డు పై వర్షపు నీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహించడం తో వాహనాల రాకపోకలు నిలిపి వేయడం తో తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

రామాయంపేట డిగ్రీ కళాశాలలో 300 మంది విద్యార్థులు చిక్కుంటే అధికారులు తక్షణం స్పందించి తాడు సహాయం తో సురక్షితంగా తీసుకు వచ్చారు. హవేలీ ఘనపూర్ బీ తిమ్మాయిపల్లి చెరువు ఉధృతంగా పాటు గ్రామంలోకి చేరడం తో స్థానికులు సురక్షితంగా వేరే ప్రాణాలకు చేర్చారు. బ్యాతోల్ గ్రామానికి ఇరు వైపుల నీటి ప్రవాహం వల్ల ఊరు జలదిగ్బంధం లో చిక్కి వేరే ప్రాంతానికి వెళ్ళే పరిస్థితి లేదు. నాగపూర్ నక్క వాగులో కారు అందరూ చూస్తుండగానే నీటిలో కొట్టుకు పోయింది. ఒడ్డున ఉన్న వారు వారించిన కారు నీటిలో నుంచి తీసే ప్రయత్నం చేశారు. అందులో ఉన్న వారు ఎవరు అనేది ఇంకా తెలియలేదు. వర్షం బీభత్సానికి నిజాంపేట లో పది వేల కోళ్లు మృత్యువాత పడ్డాయి. రామాయంపేట, మెదక్ పట్టణాల్లో పలు కాలనీల్లో నీరు రావడం తో అపార్ట్మెంట్ లో ఉండే వారు బయటకు రాలేని విధంగా నీరు ప్రవహిస్తుంది. జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు స్థాయికి మించి ప్రవేశిస్తుంది. హవేలీ ఘనపూర్ పెద్ద చెరువుకు గండి పడడం తో నీరు ప్రమాదకరంగా పారుతుంది. గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. కొల్చారం మండలం తుక్కాపూర్ లో సమీపంలో మహిళా గల్లంతు అయింది. రేగోడ్ మార్పల్లి మధ్య రాకపోకలను అధికారులు నిలిపివేశారు.

ప్రమాదకరంగా పోచారం ప్రాజెక్ట్ ప్రవాహం..

రెండు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పోచారం ప్రాజెక్ట్ కు భారీ స్థాయిలో నీరు రావడం మూలంగా ప్రాజెక్ట్ ఎత్తు కంటే అధికంగా నీరు ప్రవహిస్తుంది. డ్యామ్ పక్కన ఉన్న గట్టు పై నుంచి నీరు ప్రవహించడం పై స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగూర్ ప్రాజెక్ట్ కు భారీగా వరద నీరు వస్తుండడం తో అధికారులు గేట్లు ఎత్తి నీటిని వదిలారు. కానీ భారీ స్థాయిలో సింగూర్ కు నీరు వస్తుండడం పై ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

దూప్ సింగ్ గిరిజనులకు భరోసా

జలదిగ్బంధం లో చిక్కిన దూప్ సింగ్ తాండా గిరిజనులకు మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు భరోసా కల్పించారు. బుధవారం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు తో కలిసి జలదిగ్బంధం లో చిక్కిన దూప్ సింగ్ తాండా వరకు వెళ్ళారు. ఒడ్డున ఉంది ఫోన్ లో గిరిజనులతో మాట్లాడారు. సీఎం దృష్టికి విషయం తీసుకు వెళ్ళమని, అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. చాప్టర్ రావడం కు వాతావరం అనుకూలంగా లేకపోవడం వల్ల రావడం లేదని, ఇతర అధికారులు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు వారికి భరోసా కల్పించారు.

నీట మునిగిన కాలనీల్లో ఎమ్మెల్యే పరిశీలన..

మెదక్ జిల్లా కేంద్రంలో భారీ వర్షానికి నీట మునిగిన కాలనీల్లో మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ పర్యటించి సహాయక చర్యలు అందించాలని అధికారులు ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జలమేమైన ప్రాంతాల్లో త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.

తక్షణ సహాయం అందించాలి : మాజీ ఎమ్మెల్యే

జలదిగ్బంధం లో చిక్కిన దూప్ సింగ్ తాండా వాసులకు తక్షణ సహాయం అందించి వారిని సురక్షితంగా తీసుకు రావాలని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. గిరిజనులు ఆందోళన చెందుతున్నారని, వారిని వెంటనే కాపాడేందుకు హెలికాప్టర్ తీసుకు వచ్చి తీసుకు రావాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బీజాపూర్ ఎస్పీ ముందు 30 మంది మావోయిస్టుల లొంగుబాటు

మెదక్ , 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): భారీ వర్షాలకు మెదక్ జిల్లా అతలాకుతలం అవుతోంది. ఎక్కడ చూసినా వరద నీళ్లే కనిపిస్తున్నాయి. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. పట్టణాల్లో కాలనీలు చెరువుల్లాగా కనిపిస్తున్నాయి. నిజాంపేట (మం) నందిగామ గ్రామం నీట మునిగింది. ఈ గ్రామంలోని పౌల్ట్రీ ఫాంలోకి భారీగా వరద నీరు చేరింది. ఒక్కసారిగా వరద పోటెత్తడంతో ఫాంలోని సుమారు 10 వేల కోళ్లు నీటిలో మునిగి చనిపోయాయి. సుమారు 14 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్టు పౌల్ట్రీ ఫారం యజమాని చెబుతున్నారు.

అనుకోకుండా ఒకేసారి వరద నీరు రావడంతో ఏమీ చేయలేకపోయామంటున్నారు ఫాం నిర్వాహకులు. ఎంతో కష్టపడి కోళ్ల ఫాం పెడితే ఇలా జరిగిందని వాపోతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలంటున్నారు. మెదక్ జిల్లాలోని చాలా చోట్ల ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. గేదెల షెడ్లు కూడా చాలా వరకు మునిగిపోయాయి. కొందరు రైతులు గేదెలను మేపడానికి వెళ్లి వరదల్లో చిక్కుకుంటున్నారు. అధికారులు రంగంలోకి దిగి చాలా వరకు సహాయ సహకారాలు అందిస్తున్నారు.



# శేషాచలం అడవుల్లో పెద్దపులి సంచారం ట్రాప్ కెమెరాల్లో దృశ్యాలు




కడప, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): ఉమ్మడి కడప జిల్లా చిట్వేలి శేషాచలం అడవుల్లో పెద్ద పులి కనిపించింది. తిరుమల అడవులతో కలిసి ఉన్న శేషాచలం అడవుల్లో పెద్దపులి సంచారాన్ని అటవీ అధికారులు గుర్తించారు. అటవీ అధికారులు అమర్చిన కెమెరాల్లో పులుల సంచార దృశ్యాలు కనిపించినట్లు సమాచారం. చిట్వేలు రేంజ్ అధికారులు ఆ రేంజ్ పరిధిలో 30 ట్రాప్ కెమెరాలు ఇటీవల ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ద్వారా పెద్దపులి రాత్రి సమయంలోనే కాకుండా పగలు కూడా తిరుగుతున్నట్టు కనిపించట్లు గుర్తించారు. రెండు నుంచి మూడు పులులు ఈ అడవుల్లో తిరుగుతున్నట్లు అటవీ అధికారులు భావిస్తున్నారు.

ఈ పెద్ద పులులు కర్నూలు జిల్లా గుండ్లబ్రహ్మేశ్వరం శ్రీశైలం టైగర్ ప్రాజెక్టు నుంచి నల్లమల శేషాచలం కారిడార్ ద్వారా చిత్తూరు ప్రాంతానికి చేరుకుని ఉంటాయని భావిస్తున్నారు. గతంలో లంకమల పరిసర ప్రాంతాల్లో పులి కనిపించిన ప్రచారం జరిగింది. నల్లమల, లంకమల, శేషాచలం అడవులను కలుపుతూ టైగర్ జోన్‌ను కూడా గతంలో ఏర్పాటు చేశారు. ఈ పరిస్థితుల్లో నలమలశేశాచలం అటవీ కారిడార్‌లో పులి ప్రత్యక్షం కావడం చూస్తే నలమల, లంకమల శేషాచలం అడవుల్లో కూడా పులుల సంచారం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

# వినాయక చవితి రోజు విషాదం..

## తామర పూల కోసం వెళ్లి ఇద్దరు బాలురు మృతి



బాపట్ల, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్): ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశవ్యాప్తంగా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు సైతం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తోన్న వేళ.. విషాద ఘటన చోటు చేసుకుంది.. వినాయక చవితి రోజు బాపట్ల జిల్లాలో విషాద ఘటన జరిగింది.. తామర పూల కోసం వెళ్లి చెరువులో పడి ఇద్దరు బాలురు ప్రాణాలు విడిచారు.. ఈ ఘటనలో బాపట్ల జిల్లాలోని పూండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు బాలురు మృతిచెందారు.. వినాయక చవితి పర్వదినం సందర్భంగా.. తామర పూల కోసం చెరువులోకి దిగారు ఇద్దరు బాలురు.. మృతులు పూండ్ల గ్రామానికి చెందిన 17 ఏళ్ల సైకం నాగభూషణం, 15 ఏళ్ల సుద్దపల్లి శ్రీమంత్ గా గుర్తించారు.. శ్రీమంత్ 9 వతరగతి చదువుతుండగా.. నాగభూషణం ఇంటర్ చదువుతున్నట్టుగా తెలుస్తోంది.. అయితే, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# కల్వర్టును ఢీకొట్టిన కారు.. తిరుమల ఘాట్‌లో ఘటన

తిరుమల, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): దిశ, వెబ్ డెస్క్: శ్రీవారి దర్శనానికి వెళ్లి భక్తులు రోడ్డు ప్రమాదానికి వెళ్లారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డు ఏడో మైలు వద్ద కల్వర్టును కారు ఢీకొట్టింది. దీంతో కారు ప్రయాణికులకు గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గురైన కారును పక్కకు తీశారు. దీంతో ట్రాఫిక్ క్లియర్ అయింది. బస్సును ఓవర్‌టేక్ చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తిరుమలకు వాహనాలతో వెళ్లే భక్తులు ఘాట్ రోడ్డులో అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని, మూల మలుపుల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేయడంలాంటి వద్దని పోలీసులు తెలిపారు.



## స్కూల్ టాయిలెట్‌లో నిప్పంటించుకున్న బాలిక




పాట్నా, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్): ఐదో తరగతి చదువుతున్న బాలిక స్కూల్ టాయిలెట్‌లో నిప్పంటించుకున్నది. తీవ్ర గాయాలతో పడి ఉన్న ఆమెను స్కూల్ టీచర్లు, సిబ్బంది గమనించారు. చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు ఆ స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం చిట్కోహ్రా ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల టాయిలెట్ నుంచి పొగలు రావడాన్ని కొందరు గమనించారు. స్కూల్ టీచర్లు, సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఐదో తరగతి బాలిక కాలిన గాయాలతో పడి ఉండటం చూశారు. పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ఆమెను తరలించారు. ఆ బాలిక పరిస్థితి విషమంగా ఉన్నదని డాక్టర్లు తెలిపారు.

కాగా, ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు, బంధువులు ఆ ప్రభుత్వ స్కూల్ వద్దకు చేరుకున్నారు. స్కూల్ టీచర్లు, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది గదిని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాలిక కుటుంబ సభ్యులను శాంతింపజేసేందుకు ప్రయత్నించారు.

మరోవైపు ఆ బాలిక నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించిందా? లేక ఎవరైనా ఆమెకు నిప్పంటించారా? మండే వస్తువు స్కూల్‌లోకి ఎవరు, ఎలా తెచ్చారు? అన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. స్కూల్ టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేస్తున్నారు. స్కూల్ ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. వాంగ్మూలం ఇవ్వలేని పరిస్థితిలో బాలిక ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## కారుతో వ్యక్తిని ఢీకొట్టి.. కొంతదూరం ఈడ్చుకెళ్లిన బాలుడు



న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): మైనర్ బాలుడు కారు నడిపాడు. ఒక వ్యక్తిని ఢీకొట్టాడు. కారు ఆపని ఆ బాలుడు కింద పడిన వ్యక్తిని కొంతదూరం ఈడ్చుకెళ్లాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల సుజీత్ మండల్, బద్లి ఇండస్ట్రియల్ ఏరియాలోని పీవీసీ పైపుల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో పని తర్వాత నడుచుకుంటూ ఇంటికి తిరిగి వెళు న్నాడు.

కాగా, నార్త్ ఢిల్లీ పవర్ లిమిటెడ్ (ఎన్డీపీఎల్) కార్యాలయం సమీపంలో ఎర్ర రంగు కారు దూసుకువచ్చింది. నడిచి వెళ్తున్న సుజీత్‌ను అది ఢీకొట్టింది. దీంతో అతడు కారు కింద పడ్డాడు. అయితే డ్రైవర్ కారును ఆపలేదు. కారు కింద పడిన సుజీత్‌ను సుమారు 600 మీటర్ల వరకు ఈడ్చుకెళ్లాడు. ఆ తర్వాత అక్కడి నుంచి కారులో పారిపోయాడు. ఇది చూసి అక్కడున్న వారు షాక్ అయ్యారు.

మరోవైపు తీవ్రంగా గాయపడిన సుజీత్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నంబర్ ప్లేట్ ఆధారంగా కారు యజమానిని గుర్తించారు.

అయితే ప్రమాద సమయంలో విద్యార్థి అయిన 16 ఏళ్ల బాలుడు కారు నడిపినట్లు పోలీసులు ధృవీకరించారు. నిందితుడైన బాల నేరస్తుడ్ని అదుపులోకి తీసుకున్నారు. జువెనైల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## రీల్ కోసం బైక్‌పై స్టంట్స్ చేసిన ముగ్గురు స్టూడెంట్స్.. బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు మృతి



పాట్నా, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): పాట్నా: పదో తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు సోషల్ మీడియాలో రీల్ కోసం ప్రయత్నించారు. బైక్‌పై వేగంగా వెళ్తూ స్టంట్లు చేశారు. అదుపుతప్పిన బైక్ ఆగి ఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు స్టూడెంట్స్ మరణించారు. తీవ్రంగా గాయపడిన మరో విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్‌లోని ముంగేర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పదో తరగతి చదువుతున్న స్నేహితులైన ముగ్గురు యువకులు బైక్‌పై సుల్తాన్‌గంజ్ వెళ్తున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో రీల్ కోసం ప్రయత్నించారు. ముంగేర్‌లోని జాతీయ రహదారి 80 మీద బైక్‌పై వేగంగా వెళ్తూ స్టంట్లు చేశారు.

కాగా, ఆ బైక్ అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న బస్సును అది ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శుభం, ఆనంద్ కుమార్ మరణించారు. తీవ్రంగా గాయపడిన సోను కుమార్ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## అత్యవసరమైతేనే బయటకు రండి

## ప్రజలకు కామారెడ్డి కలెక్టర్ సూచన



కామారెడ్డి, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): కామారెడ్డి : జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా చెరువులు, ప్రాజెక్టులు, చెక్ డ్యాములు పూర్తిగా నిండి ప్రమాదకరంగా మారాయని, నీటి వనరుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లరాదని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. అత్యవసరం అనుకుంటే తప్ప ఎట్టి పరిస్థితులలో ఈ భారీ వర్షాల సమయంలో ప్రయాణాలు చేయరాదని పేర్కొన్నారు.

ముఖ్యంగా వాగులు, నదులు, ఒర్రెల వద్ద బ్రిడ్జిలపై నుంచి ప్రయాణించేటప్పుడు నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాతనే వెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ అధికారుల ఆదేశాలను పాటించాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు, పాత భవనాలకు, పాటుపడ్డ ఇండ్లకు దూరంగా ఉండాలని సూచించారు. చేపల వేటకు వెళ్లరాదని, పొలాలకు, పశువులను మేపేందుకు వాగులు, ఒర్రెలు దాటి వెళ్లరాదని తెలిపారు.

జిల్లా ప్రజలను వరదల సమయంలో ఆదుకునేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, రాష్ట్రస్థాయి నుంచి ప్రత్యేక బృందాలు వస్తున్నాయని వివరించారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా ఎలాంటి అత్యవసర పరిస్థితులున్నా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 08468-220069కు సమాచారం అందించాలని లేదా సమీప అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.

అధికారులు కూడా 24 గంటలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. లో లెవెల్ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ప్రత్యేక క్యాంపులు ఏర్పాటుచేసి పునరావాసం కల్పించాలని, లో లెవెల్ కాజ్వేలు, బ్రిడ్జ్ లో పైనుండి ప్రజలు ప్రయాణం చేయకుండా బారికెట్స్ ఏర్పాటు చేయాలని, ప్రమాదకరంగా ఉన్న నీటి వనరుల లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వరదల సందర్భంగా ప్రజలను రక్షించేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు రాష్ట్ర స్థాయి నుంచి కూడా ప్రత్యేక బృందాలు జిల్లాకు వస్తున్నాయని తెలిపారు.

## వరకట్న వివాదం వల్ల.. భార్యకు నిప్పంటించిన పోలీస్



లక్నో, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): వరకట్న వివాదం వల్ల భర్త అయిన పోలీస్ తన భార్యకు నిప్పంటించాడు. సజీవ దహనానికి ప్రయత్నించాడు. తీవ్ర కాలిన గాయాలైన ఆ మహిళను ఢిల్లీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దేవేంద్ర ఇటీవల బరేలీకి బదిలీ అయ్యాడు. వారం రోజులు సెలవులో ఉన్న అతడు తన బంధువులతో కలిసి నర్సుగా పని చేస్తున్న భార్య పారుల్ ఇంటికి చేరుకున్నాడు. వరకట్నం డిమాండ్లు తీర్చకపోవడంతో ఆమెకు నిప్పంటించి సజీవ దహనానికి ప్రయత్నించాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.

కాగా, తీవ్ర కాలిన గాయాలైన పారుల్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో ఢిల్లీలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పారుల్ సోదరుడి ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ దేవేంద్ర, అతడి తల్లి, సోదరుడు సహా ఆరుగురిపై కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న వారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. దేవేంద్ర, పారుల్‌కు 13 ఏళ్ల కిందట వివాహమైందని, వారికి ఇద్దరు కవల పిల్లలున్నట్లు వెల్లడించారు.

## పండగ పూట విషాదం.. ప్రమాదవశాత్తు యువకుడు మృతి



భూదాన్ పోచపల్లి, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్ నగర్ కాలనీలో విజేత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వినాయక చవితి మండపానికి కవర్ కడుతూ బుధవారం ఉదయం ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. పట్టణ కేంద్రానికి చెందిన పోతగల సతీశ్ ( 38) మండపం పనులు చేస్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా తడిగా ఉన్న మండపంపై నుంచి సతీశ్ ఒక్కసారిగా జారి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే బోనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. సతీశ్‌కు ఇద్దరు కుమారులు ఉన్నారు. కిరాయి ఇంట్లో నివసిస్తున్నాడు.

## మహిళను కిడ్నాప్ చేసి.. ఆరు నెలలుగా సామూహిక అత్యాచారం



కొందరు వ్యక్తులు ఒక మహిళను కిడ్నాప్ చేశారు. ఒక ఇంట్లో నిర్బంధించి ఆరు నెలలుగా సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అక్కడి నుంచి తప్పించుకున్న ఆ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాకు చెదిన 23 ఏళ్ల మహిళను స్థానిక వ్యక్తి మార్చిలో కిడ్నాప్ చేశాడు. మయూర్భంజ్ జిల్లా బారిపదలోని ఒక ఇంట్లో ఆమెను ఉంచాడు. గత ఆరు నెలలుగా కొందరు వ్యక్తులు ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

కాగా, ఆ మహిళ అక్కడి నుంచి తప్పించుకున్నది. ఆగస్ట్ 26న జరిగిన దారుణం గురించి భోగ్రై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మహిళను బాలసోర్‌లోని పునరావాస కేంద్రానికి తరలించారు. బుధవారం ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

మరోవైపు తన కుమార్తె ఒక వ్యక్తితో పారిపోయిందని ఆ మహిళ తల్లి ఆరోపించింది. రూ.3 లక్షలకు పైగా విలువైన ఆభరణాలను వెంట తీసుకెళ్లినట్లు మార్చి 3న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

## కన్నతల్లిని నరికిచంపి.. శవం పక్కన కూనిరాగాలు.. ఇసుకతో ఆటలు..!



న్యూస్ డెస్క్ , 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): అతడు నవమాసాలు మోసి కన్న తల్లినే గొడ్డలితో కిరాతకంగా నరికి చంపాడు. ఆ తర్వాత ఆమె శవం పక్కనే గంటల తరబడి కూర్చుని కూనిరాగాలు తీశాడు. పిసివాడిలా ఇసుకతో ఆటలు ఆడాడు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జశ్‌పూర్ జిల్లా లోని కున్‌కురి పట్టణం లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. నిందితుడిని అరెస్ట్ చేశారు.

వివరాల్లోకి వెళ్తే.. కున్‌కురి పట్టణంలో జీత్ రామ్ యాదవ్ అనే 28 ఏళ్ల యువకుడు తన తల్లి గులాబీ (59) తో కలిసి నివసిస్తున్నాడు. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో జీత్ రామ్ ఒక్కసారిగా తన తల్లిపై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. విచక్షణారహితంగా నరకడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అనంతరం రక్తపు మడుగులో పడి ఉన్న తల్లి శవం పక్కనే కూర్చుని పాటలు పాడాడు. ఇసుకతో ఆటలు ఆడుతూ వింతగా ప్రవర్తించాడు.

ఈ దృశ్యం చూసి షాక్‌కు గురైన స్థానికులు అతడి దగ్గరకు వెళ్లేందుకు భయపడ్డారు. ఒకరిద్దరు ప్రయత్నించగా చేతిలో ఉన్న గొడ్డలిని గాల్లో తిప్పుతూ బెదిరించాడు. దాంతో వాళ్లు కూడా వెనక్కి తగ్గారు. ఆపై పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులపైనా జీత్ రామ్ దాడికి ప్రయత్నించాడు. పోలీసులు సంయమనం పాటిస్తూ అతడిని మాటల్లోకి దించారు. దాదాపు నాలుగు గంటలపాటు శ్రమించి, చాకచక్యంగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

అయితే ఈ హత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు చెప్పారు. నిందితుడి మానసిక పరిస్థితి సరిగా లేకపోవచ్చని అనుమానిస్తున్నారు.

## ఉప్పొంగిన మానేరు.. వరదలో చిక్కుకున్న రైతులకు డ్రోన్ ద్వారా ఆహారం



గంభీరావుపేట, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): భారీ వర్షాలకు ఎగువ మానేరు ఉగ్రరూపం దాల్చడంతో మానేరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. గంభీరావు పేట శివారులో గేదెలను మేపేందుకు రైతులు మార్గమధ్యలో ఉన్న వాగు అవతలి వైపు వెళ్లారు. అయితే మానేరు ఉప్పొంగి వరద ప్రవాహం పెరుగడంతో రైతులు అక్కడే చిక్కుకున్నారు. సహాయం కోసం ఎదురుచూస్తుండటంతో సమాచారమందుకున్న రెస్క్యూ టీం అక్కడికి చేరుకుంది.వాగు అవతలి వైపు చిక్కుకున్న రైతులకు రెస్క్యూ టీం డ్రోన్ ద్వారా ఆహార పదార్థాలను పంపించింది. ఏగువ మానేరు ప్రాజెక్టు దగ్గర వ్యక్తి గల్లంతయ్యాడు. మానేరు క్యాంపునకు చెందిన రైతు పంపు కాడి నాగం గల్లంతయినట్లు సమాచారం. ఇంకా ఐదుగురు రైతులు వాగు అవతలి గడ్డకు చిక్కుకున్నారు. చిక్కుకున్న వారిలో జంగం స్వామి, పిట్ల నర్సింలు, ధ్యానబోయిన స్వామి, పిట్ల మహేష్, పిట్ల స్వామి ఉన్నారు.

క్రాంతి KR TV
గురువారం 28 ఆగస్టు 2025
# ఆరోగ్య క్రాంతి
epaper.krtvnews.com

## బెల్లీ ఫ్యాట్ పెరిగిపోయిందా..?
## ఈ చిట్కాలతో నాజూగ్గా మారొచ్చు..!



హెల్త్ న్యూస్, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): ఈరోజుల్లో చాలా మంది బెల్లీ ఫ్యాట్‌తో ఇబ్బంది పడుతున్నారు. పొట్ట పెరగడం పలు ఇతర సమస్యలతో కూడా ముడిపడి ఉంటోంది. రోజువారి కార్యకలాపాలకే కాకుండా వివిధ వ్యాధులకు కూడా దారితీస్తుంది. జీవన శైలిలో మార్పులు, తప్పుడు ఆహారపు అలవాట్లు ఇందుకు దోహదం చేస్తున్నాయి. అయితే కొన్ని రకాల చిట్కాలతో ఈ సమస్య నుంచి బయటపడవచ్చు అంటున్నారు నిపుణులు. అవేమిటో చూద్దాం.

లవంగం వాటర్ : లవంగాల్లో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. ఆకలిని తగ్గించి, జీవ క్రియను మెరుగు పరిచే పోషకాలు కూడా పుల్లుగా ఉంటాయి. కాబట్టి డైలీ ఉదయం లవంగం వాటర్ తాగితే మంచిదని, అలాగే పొట్ట కొవ్వును కరిగించడంలో ఇది సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ఈ నీటిని తయారు చేయడానికి ఒక గ్లాసు నీటిలో 3 నుంచి 4 లవంగాలను నానబెట్టి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి ఉదయం రెండు నిమిషాల పాటు ఆ నీటిని మరిగించి తాగాలి.

అల్లం నీరు: యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు అల్లంలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అల్లం వాటర్ తాగడం ఆరోగ్యానికి మంచిది. అధిక బరువు, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. కొంచెం అల్లం తీసుకొని ఒక గ్లాస్ వాటర్‌లో రాత్రంతా నానబెట్టాలి. మరుసటి ఉదయం 5 నిమిషాల పాటు ఆ నీటిని వేడిచేసి చల్లారాక తాగాలి.

మెంతి వాటర్ : ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండేవాటిలో మెంతులు ఒకటి. పైగా రోజూ మెంతుల వాటర్ తాగడంవల్ల జీర్ణ వ్యవస్థ మెరుగ్గా చేస్తుంది. అధిక బరువు తగ్గడంలోనూ సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీ స్పూన్ మెంతులను వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఆ నాటిని 5 నిమిషాలు మరిగించి తాగాలి. క్రమంగా ఇలా చేస్తే బెల్లీ ఫ్యాట్ త్వరగా తగ్గుతుంది.

చియా గింజల వాటర్ : చియా సీడ్స్‌లో కరిగే గుణం కలిగిన ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ గింజలు నానబెట్టిన వాటర్‌ను తాగడం ఆరోగ్యానికి మంచిది. అధిక బరువు తగ్గడంలోనూ సహాయపడుతుంది.

## బ్రేక్‌ఫాస్ట్‌లో ఇవి తింటున్నారా?..అయితే డేంజరే!



హెల్త్ న్యూస్, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): ప్రస్తుతం ప్రతి ఒక్కరి లైఫ్ బిజీబిజీ అయిపోయిందనడంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి వరకు ఏదో వర్క్‌లో బిజీగానే ఉంటారు. ఈ క్రమంలో ఆరోగ్యంపై శ్రద్ధ కూడా తగ్గుతుంది. ఉదయాన్నే ఏదో టిఫిన్ చేశామా, ఆఫీస్ కి వెళ్లమా అని అనుకుంటారే తప్ప మరీ ఉదయం ఏ టిఫిన్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తోందని ఆలోచించారు. కానీ, ఉదయం కొన్ని ఆహారాలు తీసుకుంటే ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే కొన్ని నియమాలు పాటించాలని, ఉదయం తీసుకునే ఆహారం విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

ఈ క్రమంలో.. ఉదయం 8 గంటలలోపు కచ్చితంగా టిఫిన్ తీసుకోవాలని అంటున్నారు. కానీ, తీసుకునే ఫుడ్ విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌గా నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల బారిన పడే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. అలాగే, బ్రేక్‌ఫాస్ట్‌లో వైట్ బ్రెడ్డు ప్యాకేజ్ జ్యూసులు, డీప్ ఫ్రై చేసిన స్నాక్స్ తీసుకోవద్దని న్యూట్రిషనిస్టులు పేర్కొన్నారు. వీటి వల్ల బరువు పెరగడంతో పాటు అనారోగ్యానికి గురవుతారని హెచ్చరిస్తున్నారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. పూరీలు, మైసూర్ బోండాలు, పరోటాలు, పకోడీలకు బదులు ఇడ్లీ, ఉప్మా, తక్కువ ఆయిల్ తో చేసిన దోశలు తినాలని సూచిస్తున్నారు.

ఇక, ఉదయం తీసుకునే బ్రేక్‌ఫాస్ట్‌లో పెరుగును భాగం చేసుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఇందులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అంతేకాదు.. చాలామందికి ఓట్స్ అంటే ఇష్టం ఉంటుంది. చిన్న పిల్లలే కాదు పెద్దవాళ్ళు కూడా తింటుంటారు. కానీ, సమయం సందర్భం లేకుండా తినడం కంటే.. ఉదయం ఓట్స్ తీసుకోవడం వల్ల కూడా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులోని ఫైబర్ జీర్ణవ్యవస్థలో ఉన్న LDL కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌నుసులభంగా తొలగిస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## ఈ 5 సమస్యలున్నవారు బొప్పాయి తినకూడదు



హెల్త్ న్యూస్, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): సీజన్‌తో సంబంధం లేకుండా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి. పసుపు రంగులో నిగనిగలాడుతూ తియ్యని రుచితో లభించే ఈ బొప్పాయిలో ఎన్నో పోషక విలువలు ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, సి, ఇ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్‌తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండి ఇవి మన శరీరానికి మేలు చేస్తాయి. అయితే ఇన్ని రకాలుగా ఆరోగ్యానికి మేలు చేసే బొప్పాయి అందరికీ ఇది సూటవదు. కొందరికి ఇది సమస్యలు తెస్తుంది. ముఖ్యంగా ఈ 5 పరిస్థితుల్లో ఉన్నవారు బొప్పాయి తినకుండా జాగ్రత్త పడాలి.

గర్భిణీ స్త్రీలు

గర్భధారణ సమయంలో పండని లేదా సగం పండిన బొప్పాయి తినకూడదు. ఇందులో అధిక మొత్తంలో లేటెక్స్, పపైన్ ఉంటాయి. కనుక ఇది గర్భాశయంలో సంకోచాలకు కారణమవుతాయి. ఇది అకాల ప్రసవానికి లేదా ఇతర సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల.. వైద్యులు సాధారణంగా గర్భిణీ స్త్రీలు బొప్పాయిని పూర్తిగా తినకుండా ఉండాదని చెబుతారు. బొప్పాయిలో కొన్ని సహజ సమ్మేళనాలు కనిపిస్తాయి.

గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు

బొప్పాయిలోని లైకోపీన్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది రక్తనాళాలలో తగిన రక్తణను కల్పిస్తూ, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే, బొప్పాయిలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. నిత్యంగా బొప్పాయి తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, హృదయ సంబంధిత సమస్యల నుంచి రక్షణ పొందడం సులభం అవుతుంది.

3. లేటెక్స్ అలర్జీ ఉన్నవారు

బొప్పాయిలో ఉండే కొన్ని ప్రోటీన్లు లేటెక్స్ ప్రోటీన్లకు సమీపంగా ఉంటాయి. అందువల్ల అలర్జీ ఉన్న వ్యక్తులు బొప్పాయి తింటే, దురద (అలర్జిక్ రియాక్షన్), తుమ్ములు,శ్వాస సమస్యలు లేదా ఊపిరితిత్తుల సమస్యలు ఎదుర్కొనవచ్చు. డాక్టర్ సలహా మేరకు మాత్రమే తినాలి.

థైరాయిడ్ సమస్యలున్నవారు

బొప్పాయిలో కొన్ని సహజ రసాయనాలు, ముఖ్యంగా ఫైటోకెమికల్స్, థైరాయిడ్ హార్మోన్ల పనితీరుపై ప్రభావం చూపవచ్చు. సాధారణంగా ఆరోగ్యవంతమైన వ్యక్తులకి పెద్ద ప్రభావం ఉండదు. కానీ థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు బొప్పాయిని అధికంగా తీసుకోవడానికి ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

కిడ్నీలో రాళ్లు ఉన్నవారు

బొప్పాయి ఒక సహజ ఫలంగా చాలా విటమిన్లు, ముఖ్యంగా విటమిన్ సి మరియు రకరకాల మినరల్స్‌కి ప్రసిద్ధి చెందింది. విటమిన్ సి శరీరంలో ఇమ్యూనిటీ పెంచడంలో, చర్మం, కళ్ల ఆరోగ్యం, జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. కానీ, కిడ్నీ రాళ్ల సమస్యలు ఉన్నవారికి బొప్పాయి కొద్దిగా ప్రమాదకరమయినది. విటమిన్ సి అధికంగా తీసుకుంటే శరీరంలో ఆక్సలేట్ పదార్థాలు పెరుగుతాయి. ఈ ఆక్సలేట్లు శరీరంలో కాల్షియం తో కలిసినప్పుడు కిడ్నీల్లో రాళ్లు గా మారేఅవకాశం ఉంది. కాబట్టి, ఇప్పటికే కిడ్నీ రాళ్ల సమస్య ఉన్నవాళ్లు, కిడ్నీ ఫంక్షన్ స్లోగా ఉన్నవారు లేదా కాల్షియం-ఆక్సలేట్ రాళ్లకు రిస్క్ ఉన్నవారికి బొప్పాయి ఎక్కువగా తినడం హానికరం కావచ్చు. చిన్న ముక్కలుగా, రోజుకు ఒక్కసారి మాత్రమే తినడం మంచిది. తిన తర్వాత ఎక్కువ నీరు త్రాగడం, కిడ్నీ ద్వారా ఆక్సలేట్ లను బయటకు తేల్చడంలో సహాయపడుతుంది.

## మునగ చెట్టు ఇంటి ఆవరణలో ఉండవచ్చా? లేదా? ఉంటే ఏమవుతుంది?



హెల్త్ న్యూస్, 27 ఆగస్టు (క్రాంతిన్యూస్ ): మునగ చెట్టు అనేక విధాలుగా మనకు ఉపయోగకరమైనది. శాస్త్రీయ కోణంలో చూస్తే, ఆరోగ్యపరంగా ఇది అపారమైన విలువ కలిగిన మొక్క. మునగ ఆకులు, కాయలు, పువ్వులు అన్ని విటమిన్ ఏ, సి, కాల్షియం, ఐరన్, ప్రోటీన్ లను పుష్కలంగా కలిగి ఉంటాయి. ఇవి అన్ని కూడా రక్తహీనత, కీళ్ల నొప్పులు, కంటి సమస్యలు, జీర్ణకోశ సమస్యల వంటి అనేక సమస్యలకు సహజమైన మందులా పనిచేస్తుంది. అంతేకాకుండా, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుంది.

పర్యావరణ పరంగా మునగ చెట్టు వేగంగా పెరిగి ఎక్కువ ఆక్సిజన్ విడుదల చేస్తుంది. తక్కువ నీటితోనే జీవించగలగడం వల్ల ఎండ ప్రాంతాల్లో కూడా ఈ చెట్టు సులభంగా పెరుగుతుంది. నేలలోని పోషకాలను పునరుద్ధరించే లక్షణం దీనిలో ఉంది. మరోవైపు ప్రస్తుతం మునగ కాయలు, ఆకులు, పొడి మార్కెట్లో మంచి ధరకు అమ్ముడవుతున్నాయి కూడా. అయితే, మరోవైపు దీని వల్ల కొన్ని నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా ఉన్నాయి.

నిజానికి ఈ మునగ చెట్టు వేర్లు పొడవుగా పెరుగుతాయి. కాబట్టి గోడలు, ఫౌండేషన్‌లకు హాని కలిగించే అవకాశం ఉంటుంది. సరైన శుభ్రత పాటించకపోతే పురుగులు పెరిగి పంటలకు హాని కలిగించవచ్చు. అలాగే, ఎక్కువ నీడ అవసరమయ్యే మొక్కల పక్కన మునగ చెట్టు నాటితే వాటి పెరుగుదల తగ్గుతుంది. మరోవైపు వాస్తు కోణంలో మునగ చెట్టును ఇంటి దక్షిణం లేదా పశ్చిమ భాగంలో నాటడం శ్రేయస్కరమని చెబుతారు. ఇది కుటుంబంలో ఆరోగ్యం, శ్రేయస్సు, సంపదకు సంకేతంగా భావిస్తారు.

# సీఎస్కే ఫ్యాన్స్‌కు ఊహించని షాక్..

## IPL కు గుడ్‌బై చెప్పిన రవిచంద్రన్ అశ్విన్




స్పోర్ట్ట్ న్యూస్, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): టీమిండియా మాజీ ఆటగాడు, స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పేశాడు. ఈ మేరకు తన నిర్ణయాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' (ట్విట్టర్) వేదికగా ప్రకటిస్తూ ట్వీట్ చేశాడు. ప్రత్యేకమైన రోజు, అందుకే ఒక ప్రత్యేక ప్రారంభం. ప్రతి ముగింపుకు ఒక కొత్త ప్రారంభం ఉంటుందని అంటారు. నా ఐపీఎల్ క్రికెటర్ జీవితం ఈరోజుతో ముగుస్తుంది. కానీ, వివిధ లీగ్‌లలో క్రికెట్ అన్వేషకుడిగా నా సమయం నేటి నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటి వరకు నాకు లభించిన అద్భుతమైన జ్ఞాపకాలు, అనుబంధాలను మిగిల్చిన అన్ని ఫ్రాంచైజీలకు ధన్యవాదాలు. ముఖ్యంగా నాకు అన్నీ ఇచ్చిన ప్రతి దానికి ఐపీఎల్, బీసీసీఐలకు కృతజ్ఞతలు అంటూ ట్వీట్ చేశారు. రాబోయే రోజుల్లో ఆనందించడానికి.. ఉత్తమంగా ఉపయోగించుకోవడానికి ఎదురుచూస్తున్నా అంటూ రవిచంద్రన్ అశ్విన్ ట్వీట్ చేశారు.

రవిచంద్రన్ అశ్విన్ తన ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 221 మ్యాచులు ఆడి 187 వికెట్లు, 833 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ రూ.9.75 కోట్లకు రవి అశ్విన్‌ను దక్కించుకుంది. అయితే, 2025 సీజన్‌లో 9 మ్యాచులు ఆడిన రవిచంద్రన్ అశ్విన్ 7 వికెట్లు మాత్రమే తీసి 33 పరుగులు చేశాడు.

# వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సింధు శుభారంభం



స్పోర్ట్ట్ న్యూస్, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): పారిస్‌లో జరుగుతున్న వరల్డ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత స్టార్ క్రీడాకారిణి పీవీ సింధు శుభారంభం చేసింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆమె తొలి రౌండ్‌లో విజయం సాధించింది. మంగళవారం జరిగిన ఉమెన్స్ సింగిల్స్ మ్యాచ్‌లో సింధు 23-21, 21-6 తేడాతో బల్గేరియాకు చెందిన కలోయానా నల్బాంతోవాను మట్టికరిపించింది. అయితే, ఆరంభంలో సింధు తడబడింది. ప్రత్యర్థి దూకుడుగా ఆడటంతో ఒత్తిడికి లోనైంది. ఒక దశలో 12-7తో వెనుకడి గేమును కోల్పోయేలా కనిపించింది. కానీ, ఆ తర్వాత సింధు అద్భుతంగా పుంజుకుంది. వరుసగా ఐదు పాయింట్స్ నెగ్గి 12-12తో సమం చేసిన ఆమె ఆపై దూకుడు ప్రదర్శించి తొలి గేము సొంతం చేసుకుంది. ఇక, రెండో గేములో సింధు జోరుకు ఎదురులేకుండా పోయింది. 39 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించి రెండో రౌండ్‌కు చేరుకుంది. రెండో రౌండ్‌లో థాయిలాండ్ షట్లర్ కరుపతేవన్ లెట్షానాతో తలపడనుంది.

పురుషుల సింగిల్స్‌లో స్టార్ ప్లేయర్ హెచ్.ఎస్ ప్రణయ్ కూడా శుభారంభం చేశాడు. తొలి రౌండ్‌లో ఫిన్లాండ్‌కు చెందిన జోకిమ్ ఓల్డోర్ఫ్‌పై 18-21, 15-21 తేడాతో విజయం సాధించాడు. తొలి రౌండ్‌ను దాటడానికి ప్రణయ్ శ్రమించాల్సి వచ్చింది. 47 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో ఫిన్లాండ్ ఆటగాడి నుంచి ప్రతిఘటన ఎదురైంది. అయినప్పటికీ ప్రణయ్ వెనుకడుగు వేయలేదు. మరోవైపు, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-రుత్విక శివాణి జంట రెండో రౌండ్‌కు చేరుకుంది. తొలి రౌండ్‌లో భారత జోడీ 18-21, 21-16, 21-18 తేడాతో మకావుకు చెందిన లియోంగ్ ఐయోక్ చోంగ్-వెంగ్ చి జంటపై గెలుపొందింది. అయితే, పురుషుల డబుల్స్‌లో నిరాశ తప్పలేదు. భారత జంట హరిహరన్-రుబాన్ కుమార్ 15-21, 5-21 తేడాతో లియు కువాంగ్ హెంగ్-యాంగ్ పొ హన్(చైనీస్ తైపీ) ద్వయం చేతిలో ఓడిపోయింది.

# ధోనీ తనకు నచ్చిన వాళ్లకే సపోర్ట్ చేశాడు..


## నేను బాగా ఆడినా చాన్స్ ఇవ్వలేదు : మనోజ్ తివారీ




స్పోర్ట్ట్ న్యూస్, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): భారత మాజీ కెప్టెన్ ఎం.ఎస్ ధోనీపై మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తివారీ.. ధోనీ కెప్టెన్సీలో తనకు రావాల్సిన అవకాశాలు దక్కలేదన్నాడు. ధోనీకి తాను నచ్చలేదని, అందుకే తనకు మద్దతు ఇవ్వలేదంటూ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ప్రతి ఒక్కరూ ధోనీని ఇష్టపడతారు. ధోనీ నాయకత్వ లక్షణాలు బాగుంటాయని ఎప్పటికీ చెబుతాను. కానీ, నా విషయంలో మరోలా జరిగింది. అతను నన్ను ఇష్టపడలేదు. ఆ సమయంలో ధోనీ తనకు ఇష్టమైన ఇద్దరికి బాగా సపోర్ట్ చేశాడు. చాలా మందికి ఇది తెలుసు. కానీ, ఎవరూ ముందుకు వచ్చి చెప్పరు. నాకు ఎందుకు మద్దతు ఇవ్వలేదో ఇప్పటివరకు నాకు సమాధానం తెలియదు. ధోనీ, డంకెన్ ఫ్లెచర్, సెలెక్టర్లు దీనికి సమాధానం చెబుతారని అనుకుంటున్నా. సెంచరీ చేసినా తర్వాత కూడా నాకు అవకాశాలు ఇవ్వకపోవడానికి కారణాలు ఏంటని ధోనీని కలిసినప్పుడు కచ్చితంగా అడుగుతా.'అని తివారీ చెప్పుకొచ్చాడు.

అలాగే, ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తేల్చడానికి బీసీసీఐ యోయో టెస్టుతోపాటు కొత్తగా బ్రాంకో టెస్టును ప్రవేశపెట్టడంపై కూడా తివారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్‌ను వన్డే జట్టు నుంచి తప్పించడానికి ఈ టెస్టును తీసుకొచ్చారని ఆరోపించాడు. '2027 వన్డే వరల్డ్ కప్ ప్రణాళికల నుంచి కోహ్లీని తప్పించడం కష్టం. కానీ, రోహిత్‌ను తప్పించాలని చూస్తున్నారు. భారత క్రికెట్‌లో ఏం జరుగుతుందో నిశితంగా పరిశీలిస్తున్నా. అందుకే నాకు సందేహం కలుగుతుంది. రోహిత్ లాంటి ప్లేయర్లు జట్టులో భాగం కాకూడదనే ఈ బ్రోంకో టెస్టును ప్రవేశపెట్టారని నమ్ముతున్నా.' అని తివారీ తెలిపాడు. బ్రాంకో టెస్టు చాలా కఠినమైన ఫిట్‌నెస్ టెస్టు అని, రోహిత్ ఫిట్‌నెస్‌పై కష్టపడకపోతే దాన్ని పాస్ అవ్వడం కష్టమేనని చెప్పాడు.

# ఆసియా కప్ టైటిల్ ఫేవరెట్ భారత్.. కానీ..!




స్పోర్ట్ట్ న్యూస్, 27 ఆగష్టు (క్రాంతిన్యూస్ ): ఆసియా కప్ 2025 యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. టోర్నీ మొదటి మ్యాచ్ అఫ్గానిస్థాన్, హాంకాంగ్ జట్ల మధ్య జరగనుంది. సెప్టెంబర్ 10న భారత్, యూఏఈ టీమ్స్ తలపడనున్నాయి. ఈ టోర్నీ కోసం అన్ని జట్లు ఇప్పటికే సన్నాహాలు మొదలెట్టాయి. ఆసియా కప్ నేపథ్యంలో మాజీలు తమ అభిప్రాయాలను తెలుపుతున్నారు. తాజాగా శ్రీలంక మాజీ క్రికెటర్ ఫర్వేజ్ మహరూఫ్ తన అభిపాయాన్ని చెప్పాడు. ఆసియా కప్ టైటిల్ ఫేవరెట్ భారత్ అని చెప్పాడు. అయితే టీ20ల్లో ఏమైనా జరగొచ్చని.. శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు కూడా టైటిల్ గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నాడు.

తాజాగా ఫర్వేజ్ మహరూఫ్ మాట్లాడుతూ%% 'ఆసియా కప్ 2025 ఫేవరెట్ భారత్ అని నేను అనుకుంటున్నాను. అండర్ డాగ్స్ శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు టైటిల్ గెలిచే అవకాశం ఉంది. భారత్ జట్టు బలంగా ఉంది. అయితే ఇది టీ20 క్రికెట్. ఇక్కడ ఎప్పుడైనా ఏదైనా జరగొచ్చు. పెద్ద టోర్నమెంట్లలో తనదైన రోజున ఏ టీమ్ అయినా రేచిపోవచ్చు. అందుకే ఎవరైనా ఛాంపియన్‌గా అవతరించొచ్చు' అని చెప్పాడు. భారత్ అత్యధికంగా 8 సార్లు ఆసియా కప్ గెలుచుకుంది. శ్రీలంక ఆరుసార్లు కప్‌ను సొంతం చేసుకోగా.. బంగ్లాదేశ్ ఒక్కసారి కూడా గెలవలేదు. బంగ్లా 2012, 2016, 2018లో ఫైనల్స్‌కు చేరినా విజేతగా నిలవలేకపోయింది.

సెప్టెంబర్ 10న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో యుఎఇతో జరిగే మ్యాచ్‌లో భారత్ తన గ్రూప్ ఎ పోరును ప్రారంభిస్తుంది. సెప్టెంబర్ 14న అదే వేదికపై పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో తలపడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 19న అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో ఒమన్‌తో తలపడుతుంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉండటం టీమిండియాకు అదనపు బలం. అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, హర్షిత్ రాణా లతో పేస్ విభాగం బలంగా ఉంది. శివం దుబే కూడా మీడియం పేస్ బౌలింగ్ చేస్తాడు. బ్యాటింగ్ విభాగం కూడా పటిష్టంగా ఉంది.

## 1000 మందికి పైగా డ్యాన్సర్స్‌తో సాంగ్..

# రంగంలోకి జానీ మాస్టర్ !



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మెగాస్టార్ చిరంజీవి వారసుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన రామ్ చరణ్... తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇండస్ట్రీని ఓవైపు దున్నేస్తున్నారు రామ్ చరణ్. అయితే అలాంటి రామ్ చరణ్ ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. బుచ్చిబాబు దర్శకత్వంలో ఈ సినిమా చాలా గ్రాండ్ గా వస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన టీజర్ అందరినీ ఆకట్టుకుంది. క్రికెట్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా వస్తూ ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే ఇలాంటి నేపథ్యంలో పెద్ది సినిమా నుంచి ఒక క్రేజీ అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను జానీ మాస్టర్ చేస్తున్నారట. ఇటీవల జైలుకు వెళ్లి వచ్చిన జానీ మాస్టర్ కు రామ్ చరణ్ అవకాశం ఇచ్చినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ పెద్దిలో చేయబోయే ఈ సాంగ్ కోసం వెయ్యికి పైగా మంది డాన్సర్లను రంగంలోకి దింపుతున్నారట జానీ మాస్టర్. కర్ణాటకలోని మైసూర్లో ఈ స్పెషల్ సాంగ్ షూట్ చేస్తున్నారట. ఇందులో భాగంగానే రామ్ చరణ్, జానీ మాస్టర్, బుచ్చిబాబు అటు డాన్సర్లతో ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది.

## వినాయకచవితి స్పెషల్.. కేరళ నుంచి వచ్చిన

# "మన శంకర వరప్రసాద్ గారు"




అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి, నయనతార కాంబినేషన్లో తెరకెక్కుతోన్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు . ఈ సినిమా 2026 సంక్రాంతి కి విడుదల కానుండగా.. ఇటీవలే మూవీ మేకర్స్ టైటిల్ టీజర్ రిలీజ్ చేశారు. ఆ టీజర్ తోనే సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. పైగా అనిల్ రావిపూడి సినిమా కావడంతో చిరంజీవి కామెడీ టైమింగ్ ను ఏ స్థాయిలో చూపిస్తారోనని ఆసక్తి ఎదురు చూస్తున్నారు ఫ్యాన్స్. టైటిల్ టీజర్ ను బట్టి సినిమాలో ఫ్యామిలీ మార్క్ ఉంటుందని స్పష్టమవుతోంది.

కాగా.. వినాయకచవితి సందర్భంగా అభిమానులకు పండుగ శుభాకాంక్షలు చెప్తూ.. చిత్రబృందం కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్లో చిరంజీవి పద్ధతిగా పట్టు వస్త్రాల్లో ఒక పడవపై నిల్చుని వస్తున్న స్టిల్ ఉంది. ఇటీవలే కేరళలో ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకుంది. అక్కడ తీసిన ఫొటోతో పండుగ సందర్భంగా చిత్రబృందం స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేసింది. దీంతో మెగా ఫ్యాన్స్ అన్నయ్య సూపర్ గా ఉన్నాడంటూ కామెంట్స్ చేస్తున్నారు. మన శంకర వరప్రసాద్ గారు కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.

# దళపతి విజయ్‌పై కేసు నమోదు



తమిళ సినీ సూపర్‌స్టార్, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు తలపతి విజయ్‌పై, ఆయన బౌన్సర్లపై కున్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మదురైలో ఇటీవల జరిగిన టీవీకే భారీ బహిరంగ సభలో శరత్ కుమార్ అనే వ్యక్తిపై దాడి చేయడంతో గాయాలైనట్లు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదైంది. 2026 తమిళనాడు ఎన్నికలకు ముందు విజయ్ తన రాజకీయ భావజాలాన్ని వివరించేందుకు ఏర్పాటు చేసిన ఈ సభకి లక్షలాది మంది అభిమానులు, మద్దతుదారులు హాజరయ్యారు.

శరత్ కుమార్ తన ఫిర్యాదులో, విజయ్ నడుస్తున్న ర్యాంప్‌పై ఎక్కే ప్రయత్నం చేస్తుండగా, ఆయన బౌన్సర్లు, భద్రతా సిబ్బంది తనను దారుణంగా కిందకు నెట్టివేశారని, దీంతో తీవ్రమైన గాయాలు అయ్యాయని పేర్కొన్నాడు. ఈ ఘటనలో తన ఛాతీకి గాయాలు కావడంతో, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేరంబలూర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు ఆధారంగా, కున్నం పోలీసులు విజయ్ సహా భద్రతా సిబ్బందిపై భారతీయ న్యాయ సంహిత సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో, శరత్ కుమార్‌ను బౌన్సర్లు ర్యాంప్‌పై నుండి నెట్టివేయడం, ఆయన రైలింగ్‌ను పట్టుకొని కొద్దిసేపు వేలాడిన తర్వాత కింద పడిపోవడం కనిపిస్తుంది. ఇక విజయ్ అభిమానులు ఈ ఫిర్యాదును రాజకీయ కుట్రగా అభివర్ణిస్తున్నారు. మదురైలో జరిగిన ఈ బహిరంగ సభకు లక్షలాది మంది హాజరైన తీరును అధికార పార్టీ (డీఎంకే) జీర్ణించుకోలేకపోతుందని, అందుకే విజయ్ పార్టీకి అడ్డంకులు సృష్టించేందుకు ఇలాంటి ఫిర్యాదులను ప్రోత్సహిస్తోందని వారు ఆరోపిస్తున్నారు.

# ఇంతకన్నా ఏం చెప్పలేను..

## క్రికెటర్ విరాట్‌తో ప్రేమాయణంపై స్పందించిన హీరోయిన్



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి లైక్ కొట్టడంతో సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ పెంచేసుకుని వైరల్‌గా మారిపోయింది హీరోయిన్ అవ్‌నిత్ కౌర్. దీంతో వీరిద్దరి మధ్య ఏదో రిలేషన్ ఉన్నట్లు నెట్టింట గట్టిగానే ప్రచారం జరిగింది. అయితే.. ఇప్పటికే దీనిపై స్పందించిన విరాట్.. 'ఇన్‌స్టాలోని ఫీడ్‌ను క్లియర్ చేస్తుండగా.. అనుకోకుండా లైక్ బటన్ ప్రెస్ అయింది' అని క్లారిటీ ఇచ్చాడు. ఇక ఈ ఇష్యూ జరిగిన ఇన్ని రోజులకు తాజాగా స్పందించింది అవ్‌నిత్ కౌర్.

ఆమె నటిస్తున్న 'లవ్ ఇన్ వియత్నాం' సినిమా ప్రమోషన్స్‌లో ఈ ఇష్యూపై మాట్లాడుతూ.. 'సామాన్యుల నుంచే కాకుండా సెలబ్రిటీల నుంచి కూడా లవ్ రావడం సంతోషం.. లవ్ ఎప్పుడూ దొరుకుతూనే ఉండాలి.. నేను ఇంతకు మించి చెప్పలేను' అని తెలిపింది. ప్రజెంట్ అవ్‌నిత్ కౌర్ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండగా.. అసలు ఉందని చెప్తున్నావా.. లేదు అని చెప్తున్నావా అంటూ షాకింగ్ రియాక్షన్స్ ఇస్తున్నారు నెటిజన్లు.

Printed, Published and owned by --------------------, Printed at --------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com